క్లుప్తంగా

త్వరలో నూతన డ్రైనేజీ పనులు


పైపులను పరిశీలిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్ పరిధి ఎస్కేడినగర్‌కాలనీలో నూతన డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. జలమండలి మేనేజర్ సిరివెన్నల, కాలనీవాసులతో కలిసి సోమవారం ఆయన డ్రైనేజీ పైపుల డంపింగ్ ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. డ్రైనేజీ లెవల్స్ తప్పని సరిగా పాటించాలని సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

హయత్‌నగర్: హయత్‌నగర్(హరినగర్) డివిజన్ విశ్వ హిందూ పరిషత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు సొకుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం హయత్‌నగర్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా నక్కల శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా గుంటోజు వంశీకృష్ణ, కార్యదర్శిగా సతీష్ ఎన్నిక కాగా సత్సంగ్ ప్రముఖ్‌గా ముచ్చ వంశీకృష్ణ, గోరక్షక్ ప్రముఖ్‌గా వనం సాయికుమార్, బజరంగ్‌దళ్ ప్రముఖ్‌లుగా సంగెపు శ్రీకాంత్, పెంకెర్ల రాహుల్‌యాదవ్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు.

నియామకం


నియామకపత్రం అందుకుంటున్న బ్రహ్మయ్య

నాగోలు: మన ఆలోచన సాధన సమితి(మాస్)రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దవూర బ్రహ్మయ్యను నియామిస్తూ మాస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఉత్తర్వులు జారీ చేసి సోమవారం బ్రహ్మయ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ.. మన ఆలోచన సాధన సమితి గ్రామాల్లో ఉన్న బీసీలను చైతన్యపర్చడానికి ఆవిర్భవించిందన్నారు. పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

సీపీఐ ఐఎస్‌సదన్ కార్యదర్శిగా షేక్ మహమూద్



సైదాబాద్: సీపీఐ ఐఎస్‌సదన్ డివిజన్ కార్యదర్శిగా షేక్ మహమూద్ ఎన్నికయ్యారు. డివిజన్ పరిధి సింగరేణి కాలనీలోని గిరిజన సమాఖ్య భవనంలో జరిగిన పార్టీ డివిజన్ 4వ మహాసభలో ఆయనను సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహమూద్ మాట్లాడుతూ.. నిరుపేదలు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడానికి సీపీఐ ముందుంటుందన్నారు.

అంతర్జాతీయ డ్రగ్స్‌డేను విజయవంతం చేయాలి


శైలజ

చాదర్‌ఘాట్: ఈ నెల 26న శిల్ప కళావేదికలో నిర్వహించనున్న అంతర్జాతీయ డ్రగ్స్‌డే ను విజయవంతం చేయాలని రాష్ట్ర వికలాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ శాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. సోమవారం మలక్‌పేటలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు వాడకంతో కలిగే దుష్ప్రభావాలపై జిల్లాల్లో ప్రచారం చేశామన్నారు. టీజీ యాంటీ నార్కొటిక్స్, వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తూ డ్రగ్స్‌తో కలిగే చెడు ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కూరగాయల ధరలు


దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.21, వంకాయ రూ.23, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.31, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.40, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.28, మునగ రూ.85, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.25, కీర రూ.40, బీన్స్ రూ.85, క్యాప్సికమ్ రూ.67. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

పడకేసిన పారిశుద్ధ్యం.. | అధికారుల చోద్యం

- పేరుకుపోతున్న చెత్తకుప్పలు
- దుర్గంధంగా మరుగుదొడ్లు

హస్తినాపురం: ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేక పారిశుద్ధ్యం పడకేస్తోంది. రోడ్లు, పార్కుల పక్కన చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. ప్రజల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు నిర్వహణ లేక కంపు కొడుతున్నాయి. ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం, వనస్థలిపురం, లింగోజిగూడ, చంపాపేట డివిజన్ల పరిధిలోని చాలా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు డివిజన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్కుల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో కంపు కొడుతున్నాయి. మరుగుదొడ్ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో దుర్వాసన వస్తోందని వాకర్స్ వాపోతున్నారు.


రోడ్డు పక్కన వేసిన పిచ్చి మొక్కలు


దుర్గంధంగా పార్కు ముందు ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి


ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

కంపు కొడుతున్న మరుగుదొడ్లు

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న పార్కు ముందు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి కంపు కొడుతుంది. అదే విధగా ఎన్‌జీవోస్‌కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న వివేకానంద పార్కులో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేక గత నెల రోజులుగా కంపు కొడుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.లక్షల్లో ఖర్చుచేసి నిర్మించిన మరుగుదొడ్లకు నిర్వహణ లేక ప్రజాధనం వృథా అవుతోందని వెంటనే వాటికి మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు


పనుల శంకుస్థాపనలో కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: దశల వారీగా కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో రూ. 54 లక్షలతో రోడ్డు నెం. 6, 8, 9 లో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పలు కాలనీలలో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు మధుగౌడ్, లక్ష్మీనారాయణ, వేణు, చిన్నయాదవ్, ఇతర కాలనీల నాయకులు నవీన్, హరీందర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, సాయికిరణ్‌గౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కమలానగర్, ద్వారకామయినగర్ కాలనీలలో పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, కాలనీవాసులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో సోమవారం ఆయన కాలనీలో పర్యటించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీల నాయకులు టీ.వీ.రావు, సుబ్బారావు, శశిధర్, సురేందర్, లక్ష్మణస్వామి, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి


ఆలయ పాలక మండలి సభ్యులతో మధుయాష్కీగౌడ్, ఈఓ లావణ్య

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారిని నిత్యం దర్శించుకునే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించటంతో పాటు ఆలయ ఈఓ, సిబ్బంది సమన్వయంతో కబ్జాదారుల కబంధ హస్తాలలో చిక్కిన ఆలయ భూమిని తిరిగి స్వామివారికి అప్పగించే బాధ్యతతో పాటు, కల్యాణ మండపం ఆధునీకరణ వంటి పలు సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత ఆలయ పాలక మండలి సభ్యులపై ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాలక మండలి సభ్యురాలు ముద్ద రాజేశ్వరీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన హాజరై రాజేశ్వరీతో పాటు ఇతర సభ్యులను సన్మానించి అభినందించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


బుక్‌లెట్ విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు వీరయ్య

చైతన్యపురి: పెట్టుబడిదారుల కోసం కార్మిక వర్గాన్ని బలిస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య కోరారు. చైతన్యపురిలో మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.

బోనంకు మట్టి కుండలనే ఉపయోగించాలి


ఉత్సవ కమిటీ సభ్యులతో జయంత్‌రావు, దయానంద్

చంపాపేట: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు మట్టి కుండలనే ఉపయోగించటం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని రాష్ట్ర కుమ్మరి సంఘం, శ్రీకనకాల కట్టమైసమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికుడి జయంత్‌రావు అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ అనంద్ ఫంక్షన్‌హాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ నెల 26న లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలోని శ్రీకనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి పదివేల మంది కుమ్మర్లచే 501 మట్టి కుండలతో తొలిబోనం లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ అనంతరం శివసత్తులు, పోతురాజుల విన్యాసాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించబడుతుందన్నారు. 26న జరిగే కనకాల కట్ట మైసమ్మ తొలి బోనాల జాతరకు ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కుమ్మర్లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, వెంకటేశం, నగేష్, వీరేశం, కృష్ణయ్య, గణేష్, శ్రావణ్, మల్లేష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని క్రాంతినగర్‌లో నిర్మాణ దశలో ఉన్న కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఆలయ ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవిముదిరాజ్, ముడుపు రాజిరెడ్డి, రోజారెడ్డి, ఉమామహేశ్వర్, మల్లేష్, సదానందరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అభినందనలు



చాదర్‌ఘాట్: హైదరాబాద్ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందనను తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం ఆమెను కార్యాలయంలో కలిసిన ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీవాణి శ్రీనాథ్, డాక్టర్ ఎస్.వి జయభాస్కర్ కలిసి మెమొంటో అందజేశారు.

ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయం పరిధిలోని ఐదు సర్కిళ్లలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు వచ్చాయి. కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం పై-2, ఉప్పల్ సర్కిల్‌లో టాక్స్‌పై -1, హయత్ నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ విభాగంపై-2, ఎల్ బీనగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌పై -1 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి


వినతి పత్రం ఇస్తున్న శ్రీనివాస్

సైదాబాద్: మాదన్నపేట మార్కెట్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ సోమవారం జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదన్నపేట మార్కెట్‌లో పారిశుద్ధ్య నిర్వహణ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మార్కెట్‌లో శానిటేషన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


అవగాహన కల్పిస్తున్న డీసీ జయంత్

చాదర్‌ఘాట్: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలక్‌పేట సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల నివారణలో భాగంగా అజంపురా డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు యాంటీ లార్వా దోమల నియంత్రణపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతిరోజు సంపులో యాంటీ లార్వా చుక్కలు వేయాలని అన్నారు. దోమల నియంత్రణకు కృషి చేయాలన్నారు.

కార్యకర్తలు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి


మాట్లాడుతున్న షేక్ అక్బర్

సైదాబాద్: కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉండాలని మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ షేక్ అక్బర్ సూచించారు. మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ డివిజన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు ఎ.మదన్‌బాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన టీపీసీసీ పరిశీలకులు సుబ్రహ్మణ్యం, సురేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి ప్రవేశ పెడుతున్న పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో బొల్లు కిషన్, బాలకృష్ణ యాదవ్, గంట్ల కృష్ణ, రామారావు, శ్రీకాంత్‌చ రవీందర్, అనూప్ పాల్గొన్నారు.

తప్పుల తడకగా జీఓ-118

మధుయాష్కీగౌడ్

చంపాపేట: వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన చంపాపేట డివిజన్ మారుతీనగర్ కాలనీలో రూ. 1.80 కోట్ల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో 118 జీఓ బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో సుధీర్‌రెడ్డి తీసుకొచ్చిన 118 జీఓ బాధిత కాలనీ వాసులను మోసం చేసేలా ఉందని అది ఎందుకూ పనికిరాదని ధ్వజమెత్తారు. జీఓ 118 తప్పుల తడకగా ఉందని బాధిత కాలనీవాసులు మొర పెట్టుకున్నా అదే జీఓ ద్వారా కన్వీనియన్ డీడ్‌లు ఇప్పిస్తామనటం విడ్డూరంగా ఉందన్నారు. ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులను కలిశామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రమేష్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ కుమార్, రమణయ్య, జైపాల్‌రావు, రఘునందన్ రెడ్డి, కిరణ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.


రోడ్డు పనులను పరిశీలిస్తున్న మధుయాష్కీగౌడ్

కాలనీలో కార్పొరేటర్ పర్యటన

చైతన్యపురి: జీహెచ్‌ఎంసీ మాస్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్ నార్త్ మారుతీనగర్ కాలనీలో కార్పొరేటర్ రంగానర్సింహగుప్తా, శానిటేషన్ డీఈ చందన సోమవారం పర్యటించారు. కాలనీలోని పారిశుద్ధ్య సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, కాలనీవాసులు చలపతిరావు, శాస్త్రి చిరంజీవి, వెంకటేశ్, స్థానిక నాయకులు వినోద్, శ్రీదేవి, శివ, భాస్కర్ పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళి


నాగోలులో మొక్కలు నాటుతున్న ఎంపీ ఈటల రాజేందర్


శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి అర్పిస్తున్న మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: దేశ సమగ్రతకు తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైరామల్ గూడ చౌరస్తా, మాధవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మొక్కలు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సందీప్‌రెడ్డి, తిరుపతి, వీరారెడ్డి, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జనార్దన్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగోలు డివిజన్‌లో..

నాగోలు: దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి శ్యామాప్రసాద్ ముఖర్జీ అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నాగోలు డివిజన్‌లోని బీజేపీ కార్యాలయంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ హాజరై మాదారు. ఏ దేశానికి రెండు రాజధానులు ఉండవు – రెండు జెండాలు ఉండవు అనే నినాదం ద్వారా ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. యువత ఆయన త్యాగాన్ని గుర్తుంచుకొని దేశాభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సామల రంగారెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, పంగా శ్రీకాంత్, ఐలయ్య, పంగ శ్యామ్‌కుమార్, నూకల పద్మారెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ కాలనీ పార్కు వద్ద..

సైదాబాద్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ముఖర్జీ వర్ధంతి పురస్కరించుకొని ఐఎస్‌సదన్‌లో డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ పార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె బీజేపీ నాయకులతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జంగం మధుకర్‌రెడ్డి, వీరేంద్రబాబు, అమర్నాథ్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఐఎస్‌సదన్‌లో చిత్రపటానికి నివాళి అర్పించిన శ్వేతామధుకర్‌రెడ్డి